శ్రీ

ఆదర్శమంత్రమూర్తి, మహామనీషి

# బ్రహ్మశ్రీ శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రిగారి

(జీవితచరిత్ర సంగ్రహము)




రచయిత

ఇంద్రకంటి సూర్యనారాయణమూర్తి



"మంత్రశాస్త్ర ప్రవీణ" "హనుమదుపాసక"

" ప్రశాంతి విద్వన్ మహసభ కేంద్ర వండిత "

బ్రహ్మశ్రీ శిష్ట్లా చంద్రమౌళి శాస్త్రి, పెదపాడు.(ప॥గో॥జిల్లా)

శ్లో॥ అమలకనకవర్ణం ప్రజ్వలత్పావకాక్షం
సరసిజనిభవక్త్రం సర్వదాసుప్రసన్నమ్
పటుతరఘనగాత్రం కుండలాలంకృతాంగం
రణజయకరవాలం రామదూతంనమామి.

పుణ్యశ్లోకస్యచరిత ముదాహరణమర్హతి యని విద్యానాథమహాకవి తన తాపరుద్రీయమున నుడివి యున్నాడు. ప్రవిత్రచరిత్రులు, లోకోపకారులునైన వారిచరితము లోకమున కాదర్శప్రాయమని భావము.

బ్రహ్మశ్రీ మంత్ర శాస్త్రప్రవీణ, హనుమదుపాసక శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రిగారు పుణ్యశ్లోకులు నుదారచరితులు గాన వారి చరితము ఆదర్శమైనది. కావున వారిచరితమును నా యోపినంత వరకు సంగ్రహముగా వివరింప బూనితిని, నా వంటివానికిది తగదనియెఱిగియు, శ్రీ హనుమద్భగవానుని యనుగ్రహమును, శ్రీ శాస్త్రిగారి యవ్యాజకరణను నాధారముగా గొని యీ సాహసమునకు పూనుకొంటిని.

భరతఖండమున మానవప్రవృత్తికి వేదములు ప్రయాణములు. వేదప్రతిపాదితములగు ధర్మములు, శాస్త్రములచే, పురాణములచే, నితిహాసములచేః వేయేల సమస్త ప్రాచీన గ్రంథములచే లోకోపకారార్థము మహర్షులచే, మహాకవులచే బహుధా ప్రపంచింపబడినవి. లోకాస్సమ స్సుఖినోభవంతు యనునది భరత భండవాసుల, వైదిక ధర్మానుయాయుల

ప్రధాన ధ్యేయము, కావుననే భరతఖండము ప్రపంచమందలి యన్ని ఖండాలవారికి గురుస్థానమున వెలయుచున్నది.

అట్టి భరతఖండమున మకుటాయమానమైనది ఆంధ్ర దేశము. భరతఖండమందలి యన్నిమతములును వైదికములే వేదమందలిభాష వైదికసంస్కృతము. ఆ వేదములందలి ధర్మములవివరించు శాస్త్రపురాణేతి హాసాదులందు భాష లౌకిక సంస్కృతము. వైదిక లౌకికసంస్కృతోచ్చారణమున నాంధ్రుల స్వరము సుస్పష్టమైనది.

వేదధర్మావలంబులై, సత్కర్మాచరణ నిష్ఠాగరిష్ఠులై లోకోపకార కార్యాచరణపరాయణులైన వారికుటుంబము లాంధ్ర దేశమున నసంఖ్యాకములు. ఏకం గుణవిశేషణ విశిష్టులగువారిని శిష్టులనుట లోకాచారము.

ఆంధ్ర దేశమున కృష్ణాజిల్లా గన్నవరం తాలూకాలో లంకపల్లి అగ్రహారమను నొక యగ్రహారముగలదు. అందు శిష్టలక్షణ విశిష్టమగు నొక బ్రాహ్మణకుటుంబముగలదు. వారి యింటిపేరు శిష్ట్లా. వారందరు శిష్టులగుటచే ప్రజలు వారు శిష్టులు అనుచురాగా. శిష్టులు వారనునది శిష్టుల్ వారు, శిష్ట్లా వారుగా మారి శిష్ట్లా వారనునది వారియింటిపేరుగా స్థిరపడి యుండునని నా యభిప్రాయము. ఇట్టివే చతుర్వేదులవారు, ద్వివేదివారు, ద్విభాష్యంవారు మున్నగునవి.

ఆ యగ్రహారమందలి శిష్ట్లావారివంశమున మన శ్రీ చంద్రమౌళిశాస్త్రిగారు గోపాలకృష్ణయ్యగారు, ఆదిలక్ష్మమ్మ

గారు అను పుణ్యదంపతులకు శ్రీజయనామ సం॥ర మాఘ బహుళ ౧౪ శుక్రవారం నాడు జననమందిరి. వీరిపితామహులు శ్రీలక్ష్మీనరసింహముగారు ప్రపితామహులు శ్రీకృష్ణ సోమయాజులుగారు. శ్రీకృష్ణ సోమయాజులుగారిని గూర్చిన యొక ప్రభావసంపన్నమగు సత్యాద్భుతవృత్తాంత మొకటి లోకము నగలదు.

పూర్వము మఠాధిపతులు దేశసంచార మొనర్చుచు తమయాధిపత్యపరిధిలోని జనులకు ధర్మోపదేశముచేయుచు, ప్రజలనపమార్గమున సంచరించి పతితులు గాకుండజేయుచుండిరి. ఆనాడు లంకపల్లి అగ్రహారము శ్రీశ్రీశ్రీ పుష్పగిరిపీఠాధిపతులయాధి పత్యపరిధిలోనుండుటచే స్వామితమపర్యటనలో నొకప్పుడు లంకపల్లి అగ్రహారమునకు విజయం చేసియుండిరి. ఆచారము ననుసరించి యగ్రహారమందలి బ్రాహ్మణగృహస్థులందరును స్వామివారిని నిత్యముదర్శించి వందనమాచరించుచు భిక్షలను జేయుచుండిరి, కాని కృష్ణసోమయాజులు గారు మాత్రము ఒక్కమారేని స్వామిదర్శనమునకైన పోలేదట. ఈ వార్త గ్రామమందలి యశేషప్రజానీకమును ఆశ్చర్యాందోళనలకు గురిచేసినది. స్వాములవారుకూడ మిగిలిన బ్రాహ్మణుల కడనీప్రస్తావమును దెచ్చిరట. కర్ణాకర్ణికగా నీవార్త సోమయాజులవారికి తెలిసినది. అట్టి సమయమున సోమయాజులుగారి దగ్గర చనువుగల కొందరు గ్రామస్థగృహస్థులు అందరవలె తాముకూడ స్వామివారిని దర్శించుటలో తప్పేమియు లేదుగదాయని ప్రస్తావింప నాయనవారితో నిట్లనెనట.

సరియే నేను రేపుఉదయమున స్వాములవారి కడకు వత్తును. ఆ సమయమున వారి యెదుటనొక రుబ్బురోలును, అందు రుబ్బుపాత్రమును ఉంచుడు. దీనికాయన యనుమతి నొందుడు అనిపలికిరట, వారట్లుచేయగా సోమయాజులుగారు స్వాములవారున్న చోటికేగి ఆ రుబ్బురోలునకు ముమ్మారు ప్రదక్షిణ మొనర్చగట వెంటనే రుబ్బురోటనున్న పాత్రము పొడిపొడియైనదట. సోమయాజులుగారింటికి వెడలిరి. అప్పుడు స్వాములవారక్కడి బ్రాహ్మణులతో ఇప్పటికైన తెలిసినదా సోమయాజులు నా కడకువచ్చి వందనమాచరింప పోవుటలో గల యాంతర్యమనిరట. ఉపాస్యదైవమును మించిన గురువు లేడను దాని నపుడందరును గ్రహించిరట. చూచితిరా యుపాసనామహిమను.

శ్రీ శాస్త్రిగారి వంశమున పూర్వులందఱు మంత్రానుష్ఠానపరులును, పరోపకార పారీణులునుయని మనవి చేసితినిగదా వీరిపూర్వుల మహిమనుగూర్చి మరియొక యైతిహ్యముగలదు. పూర్వమొకానొకప్పుడు నూజివీడు సంస్థానము నందలి పశువులు అకారణముగా చనిపోవుచుండెడివట. ఆనాటిసంస్థానాధిపతి పశుమరణమునకు కారణమెరుగలేక శాస్త్రిగారి పూర్వులలో నొకరగు శ్రీ సోమయాజులుగారికి మనవి చేయగా వారు వచ్చి యీ పశువులశాలసమీపమున "మైసమ్మ" అను దేవతను ప్రతిష్ఠించిరట. ఆ దేవతమాహాత్మ్యమువలన ఈనాటికిని అచ్చట పశువులు అకారణముగా చనిపోవుటతగ్గినది. ఆ మైసమ్మ గుడికెదురుగా ఆరోజులలోనే ఒక మాంసపు

దుకాణము పెట్టినారట. ఈ నాటికిని ఆ గుడి "కోట మైసమ్మ గుడి" యని ప్రసిద్ధివహించియున్నది.

ఈ వంశము వారానాటి ప్రభువుల వలన పదునెనిమిది యగ్రహారములను బహుమతిగాగొని వంశపారంపర్యముగా ననుభవించు చుండిరి. ఈ యగ్రహారములలో పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకాలోని గోగులపాడు ఒకటి (ఇది సర్వాగ్రహారము.

శ్రీ శాస్త్రిగారి సవతిసోదరియగు సుబ్బమ్మగారిని పెదపాడు వాస్తవ్యులగు శ్రీ వేము పార్వతీశంగారను నొక యగ్రహారికున కిచ్చి వివాహము గావించిరి.

8 వ యేట ఉపనయనమైనపిమ్మట జ్యేష్ఠసోదరులు శ్రీ వెంకటేశ్వర్లుగారు శాస్త్రిగారికి ఆంజనేయమంత్రము నుపదేశించిరి. 8, 9 ఏండ్ల వయసున శ్రీ శాస్త్రిగారు బాల్యమున విద్యాభ్యాసమునకై పెదపాడులోని సోదరియింట ప్రవేశించిరి. ఆనాడు ఆంగ్లవిద్యావ్యామోహము ప్రజలలో ప్రబలియుండుటచే శ్రీ శాస్త్రిగారు కూడ నాంగ్లవిద్యాభ్యాస మొనర్చసాగిరి. ఆ సమయమున శాస్త్రిగారి పెదతండ్రి కుమారులు శ్రీ సుబ్బరాయుడుగారు పెదపాడువచ్చి, శాస్త్రిగారి విద్యాభ్యాసమును తెలిసికొని ఆంగ్లవిద్య మనభారతీయులకు తగదనియు దేవభాషయగు సంస్కృతవిద్యయే భారతీయుల కభ్యసింపదగుననియు తెల్పి శాస్త్రిగారు చదువు నింగ్లీషు పుస్తకమును చించివైచి వారిని సంస్కృత విద్యాభ్యాసోన్ముఖునిగావించిరి. 'భవితవ్యతా బలవతీ' యనునది శాస్త్రిగారి

పట్ల సార్థకమైనది. శాస్త్రిగారికి సంస్కృతభాషాజ్ఞానముతో పాటు చక్కని పాండిత్యమేర్పడినది. శ్రీ వేము పార్వతీశం దంపతులు తమ కుమార్తెను శ్రీమహాలక్ష్మమ్మను శాస్త్రిగారి కిచ్చి వివాహముగావించిరి. ఆ దంపతులకు నొక పుత్రరత్నముదయించెను.

ఇట్లుండ శాస్త్రిగారి బంధువర్గములోని వారగు శ్రీ జంధ్యాల సూర్యనారాయణశాస్త్రిగారను నొకమంత్రశాస్త్ర ప్రవీణులు అప్పటి నైజాము రాష్ట్రములోని భువనగిరికి సమీపముననున్న పెదకాపర్తి గ్రామమున నివసించుచుండిరి. భువనగిరి రైలుస్టేషను నుండి అంచెబండ్లపై మన్నెరామన్నపేటయను గ్రామముచేరి యచటనుండి పెదకాపర్తికి పోవలయును. ఈ ప్రయాణమంతయు వ్యయప్రయాసలతో కూడినది. అయినను శాస్త్రిగారు సహనముతో ప్రయాసలకోర్చి విద్యాతృష్ణచే పెదకాపర్తి చేరి శ్రీసూర్యనారాయణశాస్త్రి గారికడ శుశ్రూష నొనర్చిరి. వారునుతమ వ్యాపకములన్నియు కట్టిపెట్టి చతుష్షష్టిఋగాత్మక అంగిరస్మంత్రమును ప్రయోగోప సంహారములతో శాస్త్రిగారి కుపదేశించిరి. అక్కడ నారుమాసములుండి శాస్త్రిగారు గృహోన్ముఖులై వచ్చుచుండగా కడుమదోర్నగల్ స్టేషనులో నొకకురుమజాతి స్త్రీ 20వ సంవత్సరముల వయసుది పిచ్చి కేకలు వైచుచు దిగంబరిగా తిరుగుటచూచి శ్రీ శాస్త్రిగారు తమ ప్రయాణమాపి ఆ రాత్రి యా పిచ్చి బాలికను చూచుచు, మరునాడుదయమున బాలిక వృత్తాంతమును కొందరిచేవిని సమీపమందలి పల్లె నుండి ఆమె బంధువుల రావించి వారి యనుమతిమీద తమ

కుడిచేతిని ఆ బాలిక శిరస్సుమీదను శరీరముమీదను ముమ్మారు తాకించినంతోడనే సూర్యరశ్మికి మబ్బు విడిచినట్లుగా ఆశ్చర్యముగా నా బాలిక గంతులు కేకలుమాని సిగ్గుచే నొక గుడిసెలో దూరినది. వెంటనే శాస్త్రిగారు తన పైనున్న విలువ గల శాలువను ఆ బాలికకిచ్చి ధరించుమనిరి. ఆమె ధరించి వినయముతో శాస్త్రిగారికి నమస్కరించినది. ఈ వింత చూపరులకు మితిలేని యాశ్చర్యమును ఆనందమునుకలిగించినది. పిమ్మట శాస్త్రిగారు 6 మాసములకు తరువాత ఆమెను తనయొద్దకు తీసికొనిరండని యామెబంధుగులచెప్పి మంత్రాక్షతలను, విభూతినిచ్చి తమప్రయాణమును కొనసాగించిరి. పిన్నవయస్కులైనను శ్రీ శాస్త్రిగారు తమ పూర్వులాచరించి కీర్తివహించిన మంత్రశాస్త్రముయొక్క ప్రభావమును ప్రత్యక్షముగాచూపి ప్రజలకు నమ్మకముకలిగించినారు శ్రీ శాస్త్రిగారి మంత్రశాస్త్రప్రావీణ్య, ప్రభావౌదార్యములకిది నాందియనవచ్చును. ఈ విషయమును నైజాంసర్కారు వకీలు శ్రీకోన రామచంద్రరావుగారు పత్రికాముఖమున ప్రకటించియున్నారు. శ్రీ శాస్త్రిగారు చూపిన మంత్రశక్తి మహిమలు పరస్సహస్రములున్నవి. వానిని ముందుముందు సందర్భానుసారముగా తెల్పుదును.

దైవవశమున సంభవించిన పుత్రవియోగమున శాస్త్రిగారు మహామంత్రానుష్ఠానముత్తమమని తలచి తాము తమయన్నగారివలన నుపదేశమందిన పంచముఖి ఆంజనేయమంత్రమును విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కనకదుర్గాంబికా నివాసమునకు సమీపమునున్న మల్లికార్జున స్వామివారి

యాలయమందు నివసించుచున్న శ్రీ ఐలూరుస్వాములవారి సహాయ సహాకారముతో పురశ్చరణమొనర్చి, మంత్ర సిద్ధినిబడసిరి. పిమ్మట శాస్త్రిగారు పెదపాడులో నివసింప సాగిరి. ఆ సమయమున గుడివాడ వాస్తవ్యులు సుప్రసిద్ధ సిద్ధాంతులగు శిష్ట్లా వెంకటశాస్త్రిగావలన శాస్త్రిగారిని గూర్చి వినిన శ్రీ పండ్రంగి ఆనందరావు పంతులుగారు శాస్త్రిగారి నాహ్వానించి తమ కుమారుడు రామారావు భార్యకు కల్గిన అనారోగ్యమును బోగొట్టుడని ప్రార్థింప శాస్త్రిగారు తమ మంత్రశక్తిచే నామె నారోగ్యవతిగనొనర్చిరి.

హైకోర్టువకీలుగ బనిచేయుచు మదరాసున నివసించు శ్రీ వేమవరపు రామదాసుపంతులుగారు తమబందుగులగు శ్రీ పండ్రంగి ఆనందరావు పంతులుగారి వలన శాస్త్రిగారిని తెలిసికొని మదరాసు వారి నాహ్వానించి శాస్త్రిగారి వలన మహోపకారమందిరి.

ఆ నాడు మదరాసు హైకోర్టున ప్రధాన న్యాయమూర్తిగనున్న సర్ వేపా రామేశంపంతులుగారు, వేమవరపు రామదాసు పంతులుగారి వలన శ్రీ శాస్త్రిగారి శక్తిసామర్థ్యములెరిగి శాస్త్రిగారితో పరిచయమేర్పరచుకొనిరి చెన్నపురియాంధ్ర సభవారు శాస్త్రిగారిని తామేర్పరచు సభలో మంత్రమహిమనుగూర్చి యుపన్యసించుడనికోరి వేపా రామేశం పంతులుగారి యధ్యక్షతను సభనేర్పాటుగావించిరి. ఆనాటి సభావిశేషము లిట్లుపత్రికాముఖమున ప్రకటింపబడినవి.

బ్రహ్మశ్రీ శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రిగారు, మంత్ర శాస్త్రపండిట్, హనుమదుపాసి. పెదపాడు (ప॥ గో॥ జిల్లా)

న్యాయమూర్తి రామేశంపంతులుగారి యధ్యక్షత క్రింద జరిగినసభలో నుపన్యసించుట.

1935వ సం॥రం జనవరి 12వ తేదీ ఆదివారం 5 1/2 గంటలకు మదరాసు గిడ్డంగివీధిలో 17 నెం. ఆంధ్రమహా సభాభవనములో మదరాసుహైకోర్టుజడ్జి సర్ వేపా రామేశం పంతులుగారి యధ్యక్షత క్రిందజరిగిన సభలో శ్రీశాస్త్రి గారు మంత్రశాస్త్రమును, శ్రీ ఆంజనేయస్వామివారి మహిమలను గురించి యుపన్యసించిరి. శ్రీయుతులు వేమవరపు రామదాసు పంతులు బి.ఏ.,బి.ఎల్, దేశోద్ధారక, విశ్వదాత కాశీనాధుని నాగేశ్వరరావుపంతులు, వేమవరపు వెంకట చలం, యం.ఏ,బి.యల్, బారిష్టర్, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, వెదురుమూడి శేషగిరిరావు పంతులు, కేరళ జ్యోతిషి రామకృష్ణరావుపంతులు, బి.వి. గోపాలకృష్ణరావు యం. రామచంద్రరావునాయుడు, బి.ఏ., బి.ఎల్ గార్లు మున్నగువారు పలువురు సభనలంకరించిరి. అంతట శ్రీ వేమ వరపు రామదాసు పంతులుగారు ప్రెసిడెంటుగారిని, శ్రీ శాస్త్రిగారిని పుష్పమాలాలంకృతులను జేసిరి. మంత్ర శాస్త్రిముచాల గోప్యమైనదనిన్ని, ఆ శాస్త్రము అభ్యసించు టకు ముఖ్యంగా కావలసిన గురుశిష్య సాంప్రదాయము ఏర్పాడవలసినదిన్ని, మంత్రములుపదేశించుటకు, ఉప దేశం పొందుటకు, అర్హణను మొదలైన అచ్చుబొట్లుచూచి

ఉపదేశించుటకు నెట్టివారు అర్హులైనదిన్ని, ఏయే మంత్రములు ఏయే సమయములలో ఆచరించవలసిన అథర్వవేద మంత్రము లెన్నియున్నది, ఆ మంత్రములలో నీ కలిలో ఆచరించి త్వరలో సిద్ధిపొందగల మంత్రములు, అస్త్రములు వాట్ల ఉపయోగములు, వాటిని ఆచరించవలసిన విధి, వాటియుపసంహారములు, కాలనిర్ణయముగల మంత్రములు, లేని మంత్రములు, మంత్రములు శిష్యునకుపదేశించునపుడు వీనికి చేయవలసిన సంస్కారణములు, గ్రహణాదులయందు ఏయే మంత్రములు ఉపదేశ పొందుటకు అర్హతగలదు, మంత్రములు సిద్ధిపొందుటకు కాలనిర్ణయము, మంత్రములవల్ల రోగములు, భూతప్రేత పిశాచ సంకటములు నివారణకాగల చికిత్సా విషయములు మున్నగు ననేకవిషయములను గూర్చి, అథర్వ వేదప్రమాణములతోను, ఆంజనేయస్వామివారి పుట్టుక, వారి అవతారమహిమ, వారిని అరాధించిన ఋష్యాదులు వగైరాలకు కలిగిన ఫలితములుమున్నగు విషయములనుగూర్చియు శాస్త్రిగారు రెండుగంటలసేపు ఉపన్యసించిరి.

ఉపన్యాసము మధ్యలో ప్రేక్షకులలో శ్రీయుత ఉన్నవలక్ష్మీనారాయణ పంతులు బారిష్టరు మొదలగువారు అస్త్రములు మున్నగు వాటిని గురించి యడిగిన ప్రశ్నలకు తగు దాఖలాలతో జవాబులుచెప్పిరి. తదుపరి అధ్యక్షులగు జస్టిస్ సర్ వేపా రామేశం పంతులుగారున్ను వేమవరపు రామదాసు పంతులుగారున్ను, శ్రీ శాస్త్రిగారి మంత్రశాస్త్ర అనుభవమును గురించి కొనియాడుచు మాటలాడిరి. శాస్త్రిగారికి భక్తులచే సమర్పించబడిన 15 నవరసుల సువర్ణకంకణమును,

అధ్యక్షులగు జస్టిస్ వేపా రామేశం పంతులుగారు బహుమతి చేసిరి. చిన్నవయస్కులును శాంతస్వభావులును శ్రీఆంజనేయ ఉపాసకులును అగు శ్రీశాస్త్రిగారిని శ్రీభగవంతుడు చిరాయువుగా రక్షించుగాక.

అన్ని మంత్రములలోను శ్రీమదాంజనేయ మంత్రము అందరిచేతను ముఖ్యముగా జపింపదగినది. దీనికి ఆర్వాణము కాలనియమము, మున్నగునవి లేవుగాని, హనుమదుపాసియగు గురువు వలన మంత్రోపదేశమును బొంది భక్తిశ్రద్ధలతో జపము చేసినచో నైహికాముష్మికఫల సంపదయును సిద్ధించును. రోగములు నవగ్రముహలబాధలుశత్రువులవలన నుపద్రవము, భూతప్రేతపిశాచాదుల వలన బాధలు మున్నగువన్నియు తొలగునని శ్రీశాస్త్రిగారు నుడివిరి. దీనివలన శ్రీశాస్త్రిగారి మంత్రశాస్త్రి పాండిత్యమును, వారియెడ ప్రజలకుగల భక్తియును ప్రకటములగు చున్నవిగదా.

1935 నవంబరు నెలలో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం (హైదరాబాదు) ఆధ్వర్యమున హైదరాబాదు ప్రభుత్వం చీఫ్ మినిష్టర్, డాక్టర్ బూర్గుల రామకృష్ణా రావుగారి యధ్యక్షతను జరిగిన మహాసభలో శ్రీశాస్త్రిగారు హనుమత్తత్వమునుగూర్చి మహోపన్యాసము గావించిరి.

ఒకప్పుడు కింకవీంద్ర ఘటాపంచానన శ్రీచెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికోడలికి గ్రహబాధసంభవించినది. అప్పుడు వెంకట శాస్త్రిగారీవిషయమును శ్రీశాస్త్రిగారికి తెలిపి మా కోడలికి సంభవించిన యీగ్రహబాధను తమరు నివారింప

జేయవలెను. తమరు మా గ్రామము దయచేసి మా యింట
నుండి యట్లు చేయుదురా? లేక మమ్ములను మీ గ్రామము
రమ్మందురా యనగా మంత్రశాస్త్రప్రవీణులు వెంకటశాస్త్రి
గారితో తమరు మా గ్రామమునకే దయచేయుడు అని పలి
కిరి. వేంకటశాస్త్రిగారట్లు చేయుగా చంద్రమౌళిశాస్త్రిగారు
పదునైదుదినములు వారికిచక్కని యాతిథ్యమిచ్చి యామెను
స్వస్థురాలినిగా జేసిపంపిరి. చూచితిరా శ్రీ శాస్త్రిగారి
గార్హస్థ్య ధర్మనిర్వహణశ్రద్ధను.

ఇట్లుండ వటేశయ్యర్ అను ఇండియాసర్వేయర్ గా
నుద్యోగించు నాయన కార్యాంతరమున పెదపాడులో
ముకాముచేసి, శాస్త్రిగారినిగూర్చివిని వారిని దర్శించి పరిచయ
మేర్పరచుకొని, తమ మిత్రులును నరసాపురంలో కలెక్టరుగా
నుద్యోగించుచున్న శ్రీ వెంకటేశ అయ్యర్ తో సంప్రదించి
బెంగుళూరులో జరుగుగణపతి నవరాత్రోత్సవములలో నొక
దినమున శ్రీ చంద్రమౌళి శాస్త్రిగారి యుపన్యాసము నేర్పాటు
చేయించి వారికి యాహ్వానమంపు నట్లుచేసిరి. దానిపై
శ్రీ శాస్త్రిగారు B.A., పాసైనతమమిత్రుడగు మకరాల సుబ్బా
రావను వానిని తోడుగాదీసుకొని బెంగుళూరుచేరిరి. నిష్ఠా
పరులగు శాస్త్రిగారు ఏహోటలు నందును బసచేయరుగాన
నెచటకు పోవలెనోయని యాలోచించుచుండగా దైవప్రేరి
తునివలె దారిలో నగపడిన యొక బ్రాహ్మణుడు వీరిని
దొడ్డంపేట జమీందార్ శ్రీ వాద్రేవు విశ్వసుందరరావుగారిం
టికి పోవుడు. తమకచట ననుకూలముగా నుండునని, వారి
యింటికి పోవుమార్గమును గురుతులను దెలిపి యథేచ్ఛముగా

బోయెను. పిమ్మట శాస్త్రిగారును, సుబ్బారావుగారును
జమీందారు గారింటికిపోయి యచట విడిదిచేసిరి. వారి కొక
గదినిచ్చిరి. స్నానపానాది సదుపాయములన్నియుగలవు, వేళకు
భోజనముచేయుట, విశ్రాంతి సమయములలో పట్టణములో
చూడదగిన వానిని చూచివచ్చుట ఇది శ్రీ శాస్త్రిగారిదినచర్య
జమీందారుగారి దర్శనముమాత్రముకాలేదు శ్రీజమీందారు
ఎంతమంది యతిథులు వచ్చినను, వారికి తగుసదుపాయము
లొనర్చునట్లు ఏర్పాటులు గావించుటచే వారి ప్రమేయము
లేకుండగనే యతిథులకు సమస్త సదుపాయములు జరుగు
చుండును. వారిచే నియమితమైన గృహపరివారమట్టిది.
జమీందారు వారింట పరిచారకులనేకులు. వారందరకును
ఆదివారము సెలవుదినము. ఆనాడువారు తమయిండ్లకేగి
మరునాడు సోమవార ముదయమునవచ్చి తమతమ పనులను
చేసికొందురు. కాని యంతఃపురపరిచారికమాత్రము ఆది
వారమున నొకమారింటికి పోయి మరలవచ్చి తనపనిలో చేరి
పోవును. ఇది పరివారపుటలవాటు. జమీందారుగారును,
వారి ధర్మపత్నియు, ప్రతిదినము సాయంకాలము తమ
కారులో బయలుదేరి వాహ్యాళికి వెడలి కొంతసేపునకు తిరిగి
యింటికి వచ్చునలవాటుగలదు. ఒకనాడు వాహ్యాళికి పోవు
సమయమున జమీందారిణి సువర్ణచంద్రహారమును శయ్యపై
నుంచి ధరించుటమరచి భర్తతో వాహ్యాళికై వెడలి కొంత
సేపైనపిమ్మట, తానుహారమును ధరింపకయే, మంచముపై
మరచివచ్చినట్లు తెలిసికొని, ఆవిషయము భర్తకు తెలుపకయే
ఏదియోసాకున నింటికివచ్చి హారముకొరకు చూడగా నది

యెచ్చట నను పడలేదు. ఆమె యాందోళనమందినది. తన పరిచారిక హారమును సంగ్రహించి ఆదివారము ఇంటికి వెళ్లునపుడు తీసికొని పోవచ్చుననను నూహతో సామానుగదిలోని కారపు డబ్బాలో దాచినదను విషయమామెకు తెలియదు గదా !

మంత్రశాస్త్రప్రవీణులొకరు తమయింటవతిథులుగా నున్న విషయమామెకు స్మృతికిరాగా నామె పరిచారికచే శ్రీ శాస్త్రిగారిని పిలిపించుకొని జరిగిన వృత్తాంతమంతయు వారికి తెలిపి హారవృత్తాంతమెరిగి తెల్పుడనికోరెను.

వెంటనే సమయజ్ఞులగు శ్రీ శాస్త్రిగారు హారమింటనే యున్నదనియు, పైకిపోలేదనియు, మరల లభింపగలదనియు నామెయాందోళన మునుడిపి, మరునాడాదివారమగుట పరిచారకులనెవ్వరిని యిండ్లకు బంపవలదనిచెప్పి, మరునాడుదయము పరిచారకుల నందరనొకచోచేర్చి, అందరి చేతులలో మంత్రాక్షతలిచ్చి, సాయంకాలము 5 గంటలలోగా హార వృత్తాంతము బయటపడనిచో దానికితగు చర్యగైకొందుమని పలికి వారి గదిలోనికి వెడలిరి. హారమునుదాచిన పరిచారిక భయమంది కొంతసేపునకు హారమునుదెచ్చి, మంచము క్రిందనో మరెచ్చటనో దొరకినదని యజమానురాలికిచ్చెను. ఆమెయు శ్రీ శాస్త్రిగారి శక్తికెంతయునచ్చెరువంది యాయనకు నమస్కరించి, యీ వృత్తాంతమును భర్తకెరిగించెను. ఆయనయు సంతుష్టుడై శ్రీ శాస్త్రిగారిని తమగదికి సగౌరవముగా నాహ్వానించి కూర్చుండజేసి, వారి నివాసాదికమును, వారి

యోగముల కారణమును దెలిసికొని, మీరు ఎన్నినాళ్లున్నను, ఎప్పుడువచ్చినను మా యింటనే ఉండి మాయాతిథ్యమును స్వీకరించి మా గృహము పావనమొనర్చి మమ్ముధన్యుల జేయుడని ప్రార్థించియంగీకరింపజేసెను. ఇంతియేగాదు మీరు బయటకెక్కడకు వెళ్లవలసివచ్చినను, నా కారుపై లేదా నా కుమారుని కారుపై వెళ్లిరండు, డ్రైవరుసిద్ధముగా తమయాజ్ఞ కెదురుచూచుచుండు నేర్పాటు గావించుచున్నాననిరి.

2-9-38 తేదీ సాయంకాలము 6గంటలకు జరిగిన సభా వివరములను ఆంధ్రపత్రిక యిట్లుప్రకటించినది.

శ్రీమహాగణపతి సన్మార్గప్రవర్తకసంఘం.

శ్రీహనుమదుపాసక, మంత్రశాస్త్రప్రవీణ బ్ర శ్రీశిష్ట్లా చంద్రమౌళి శాస్త్రిగారి యుపన్యాసం.

ఏలూరు తాలూకా పెదపాడు వాస్తవ్యులు మంత్ర శాస్త్రప్రవీణ హనుమదుపాసక బ్ర. శ్రీ. శిష్ట్లాచంద్రమౌళి శాస్త్రిగారు బెంగుళూరులో మల్లేశ్వరములో శ్రీమహాగణపతి సన్మార్గసంఘమువారిచే ఆహ్వానింపబడి యిచ్చటికి వచ్చి ది 2-9-30 తేదీ సాయంకాలం 6గంటలు మొదలు 9గంటల వరకు అత్యద్భుతముగా గంభీరోపన్యాసమొనర్చిరి. యీ సభకు మహామహోపాధ్యాయ యన్. కుప్పుస్వామిఅయ్యంగారు. కే. లక్ష్మినృసింహఅయ్యంగారు. (రిటైర్డు డిస్ట్రిక్టుజడ్జి) సంహితనారదశాస్త్రి. సర్ వేపా రామేశంపంతులు (రిటైర్డు



1941

మదరాసు హైకోర్టు చీఫ్‌జస్టిస్) డాక్టరు సి.బి. రామారావు, రావుబహదూరు ఆదినారాయణపంతులు, (రిటైర్డు డిస్ట్రిక్టు జడ్జి) యన్. బాలకృష్ణయ్య, యస్. నారాయణరావుగార్లు మొదలైనవారు చాలామంది దయచేసిరి.

నేను తెలుగులో చెప్పుచున్నాను. ఇచ్చట తెలుగు భాష యెక్కువగా వాడుకలేని కారణముచేత సభాసదులను సంతోషపెట్టగలనా లేదాయని భయపడుచున్నాను. దానిని కన్నడములో అనువదింపగలవారిని ఏర్పాటుచేసిన బాగుండును. అని చెప్పుచు శాస్త్రిగారుపన్యాసమునారంభించిరి. మొదట నొక గంటకాలము భక్తినిగురించి యతి విపులముగా నుపన్యసించి ప్రజలను ఆనందసముద్రములో నోలలాడించిరి. తరువాత రెండు గంటలకుపైగా హనుమాన్ జీవితమును గురించి ఎవ్వరూయెరుగని అనేక రహస్యములను ఉదాహరణములతో శాస్త్రప్రమాణముల చూపించుచు అతి ఉచ్చైస్స్వరముతో సాహసముగా రెండు ఫర్లాంగుల దూరమున నున్న వారికికూడా వినబడునట్లు అతిస్పష్టముగా శ్రీశాస్త్రిగారుఉపన్యసించిరి. వీరియుపన్యాసమును. వీరిగంభీరవాక్కును వీరి ముఖకాంతిని జూచిన శ్రీహనుమాన్ వీరి వాక్కునందునిలిచి తాండవమాడుచున్నట్లు కాన్పించుచున్నది. వీరి వద్ద గొప్పశక్తియేదియోగలదు. మెస్మరిజము ప్రాక్టీసువీరికి ఉన్నట్లున్నది. లేకున్న నిట్టిసమయమున వేలకొలది ప్రజలతోగూడిన యీ సభలో తెలుగుభాష తెలియని వారలేకులున్నను ఒక్కరైనను కదలక మెదలక చిత్రపటముల రీతినుండుటకు కారణమేమి? అని సభ్యులలో గుసగుసలు ప్రారంభమైనవి.

ఇది శ్రీ శాస్త్రిగారి ప్రతిభ కొంకముచ్చు తునక మాత్రమే.

## మైసూరు మహారాజావారు బంగారుపతకమును బహూకరించి మంత్రశాస్త్రప్రవీణ బిరుదము నొసగుట.

నైజాం చీఫ్‌మినిష్టర్ సర్ మీర్జా యిస్మాయిల్, న్యాయపతి మాధవరావు మున్నగువారు శ్రీ శాస్త్రిగారిని మైసూరు మహారాజావారి దర్శింపుడని ప్రోత్సహించిరి. న్యాయపతి మాధవరావుగారును, సర్ వేపా రామేశం పంతులుగారును మైసూరు హుజూర్ శక్రటరీ తంబుశెట్టిగారికి పరిచయపుటుత్తరమునిచ్చిరి. శ్రీ శాస్త్రిగారు మైసూరుకేగి దర్బారు బక్షీ శ్రీ అన్నాప్రగడ వెంకటసుబ్బయ్యగారింట మకాముచేసి, హుజూరు శక్రటరీనిదర్శించి యుత్తరమునీయగా దానిని చూచి చెత్తబుట్టలో వైచి మహారాజా వారిదర్శనము నకు నిరాకరించెను. శాస్త్రిగారివిషయమును శ్రీ వెంకట సుబ్బయ్యగారికి తెలుపగా నాయనయాలోచించి మహారాజా వారి గురువగు, వి. సుబ్రహ్మణ్యయ్యర్ అను నాయన ప్రతిదినముదయమున రామకృష్ణాశ్రమములో వేదాంతగోష్ఠి జరుపుచుండురు. వారిద్వారా మీరు ప్రయత్నింపుడనిరి శాస్త్రిగారు వీరి సలహానను సరించి సుబ్రహ్మణ్యయ్యరుగారిని కలియగా వారు, మహారాజావారి దర్శనము చేయింపుమని ఇదివరలో నిరాకరించిన హుజూర్ శక్రటరీ తంబుశెట్టిగారికే లేఖవ్రాసి శ్రీ శాస్త్రిగారికిచ్చిరి. ఆ లేఖనుగొని శాస్త్రిగారు శక్రటరీకీయగా నాయన మారుమాటాడక శ్రీ శాస్త్రిగారికి మహారాజావారి దర్శనమున కేర్పాటుగావించివారి మకాము

1940వ సంవత్సరము ఫిబ్రవరి నెల 24వ తేదీ సంచిక, ప్రచురణ —

# ఆంధ్రపత్రిక



గజారోహణ మహోత్సవము:— శ్రీ సనాతన భాగవత భక్త సమాజము అధ్యక్షులును, శ్రీమదాంజనేయోపాసనాలబ్ధ మహిమాన్విత తేజులును, మంత్ర వేత్తలును, ఏలూరు తాలూకా పెదపాటి గ్రామస్థులైన బ్రహ్మశ్రీ శిష్లా చంద్ర మౌళిశాస్త్రిగారిని బృందావనపుర వారలు సన్మానించి ఏనుగ అంబారీ మహోత్సవము జరిపినపుడు ఈ ఫోటో తీయబడెను. మధ్యనున్న వానికి వెనుక వైపున మంచి

నను వార్తనంపెను. దానిపై శ్రీశాస్త్రిగారు మైసూరు దర్బారున నుపన్యసింప మహారాజావారానందపరవశులై బంగారు మెడలును బహూకరించి మంత్రశాస్త్రప్రవీణ బిరుదప్రదానముగావించి సన్మానించిరి.

## గ జా రో హ ణ మ హో త్స వ ము.

28-1-40 తేదీని మచిలీపట్నం బచ్చుపేట బృందా వన పురవాసులు ఆంధ్రదేశమందలి పండిత ప్రకాండుల సమక్షమున ఏనుగుఅంబారీపై నూరేగించి సన్మానించిరి. దీనిని గూర్చి 2-2-40 తేదీ ఆంధ్రపత్రిక యిట్లువ్రాసినది.

గజారోహణ మహోత్సవము :- శ్రీసనాతన భాగవత భక్తసమాజపు అధ్యక్షులును, శ్రీ మదాంజనేయోపాసనా లబ్ధమహిమాన్వితతేజులును మంత్రవేత్తలును, ఏలూరు తాలూకా పెదపాటి గ్రామస్థులైన బ్రహ్మశ్రీ శిష్టాచంద్ర మౌళిశాస్త్రిగారిని బృందావనపురపౌరులు సన్మానించి ఏనుగ అంబారీ మహోత్సవము జరిపినపుడు ఈఫొటో తీయబడెను. మావటి వారికి వెనుక మందిరములో కూర్చున్నవారే శ్రీచంద్రమౌళి శాస్త్రిగారు, ఈ ఉత్సవము 28-1-40 తేదిని బందరు బచ్చుపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామివారి యాల యమునుండి బయలుదేరెను. ఛాయాచిత్రమును గూడ ప్రకటించినది.

1940వ సం॥రమున రెండవ వరల్డువారులో బ్రిటనుకు విజయము చేకూరుటకు నొక యజ్ఞము నొనరింపుడని మద్రాసు గవర్నర్ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరువారి ద్వారా శ్రీ శాస్త్రిగారిని కోరగా, వారట్టి యజ్ఞము నొనరించిరి. బ్రిటనుకా యుద్ధమందు విజయమగుట లోకప్రసిద్ధముగదా! విజయమున కానందించిన ప్రభుత్వము శ్రీ శాస్త్రిగారికి బంగారు పతకమును బహూకరించి సన్మానించినది. శ్రీ శాస్త్రిగారి దేశభక్తి, ప్రభుభక్తులట్టివి. హనుమదుపాసనాలబ్ధ శక్తియుక్తులట్టివి.

1941 అక్టోబరులో తాము జరుపు శరన్నవరాత్రోత్సములకు దయచేయవలసినదిగా గోరుచు ట్రావెన్కూరు మహారాజు శ్రీ శాస్త్రిగారికి ప్రత్యేకాహ్వానము నంపెను. శరన్నవరాత్రములలో ప్రతిదిన మొక్కొక్క శాస్త్రముపై నిష్ణాతులగు పండితులచే గోష్ఠులు జరిపించుచు పండితుల సత్కరించుట వారి యాచారము. ఆ గోష్ఠులలో మంత్రశాస్త్ర విషయక గోష్ఠిలో శ్రీ శాస్త్రిగారు ప్రసంగించి సభాధ్యక్షులచే సుత్తమోత్తములుగా ప్రకటింపబడిరి. మహారాజు ఆనందించి శ్రీ శాస్త్రిగారికి గోల్డు మెడలును స్వయముగా బహూకరించి సన్మానించెను. ఈ విషయమును 3-10-1941వ తేది శుక్రవారము ఆంధ్రపత్రిక యిట్లు ప్రకటించినది.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు తాలూకా పెదపాడు వాస్తవ్యులు మంత్రశాస్త్ర ప్రవీణులు హనుమదుపాసక బ్ర. శ్రీ. శిష్టా చంద్రమౌళి శాస్త్రిగారు తిరువాన్కూరు

October ... 1941

# ఆంధ్ర పత్రిక

1941. వ సంవత్సరము అక్టోబరు నెల [illegible] తేదీ శుక్రవారం.



పశ్చిమగోదావరిజిల్లా ఏలూరుతాలూకా పెదపాడు వాస్తవ్యులు మంత్రశాస్త్ర ప్రవీణ హనుమదుపాసక,

బ్ర॥ శ్రీ॥ చ[illegible]ద్రకొమ్మాల్లి శాస్త్రిగారు

తిరువాన్కూరు మహారాజావారి ఆహ్వానమునందు అచ్చట [illegible]జకు విద్వత్సభకుపోయి మొదటిరోజు సంస్కృతభాషలో మంత్రశాస్త్రమునుగురించి గంభీరోపన్యాస మొనర్చిరి. మరుపరి మరియొక సభ యేర్పాటు చేయబడి సుమారు నాల్గువందలమంది పండిత బృందముగల సభలో మరల శాస్త్రిగా రుపన్యాసముగావించిరి. మహారాజావారు అతి ఆమోదముతో వెలిబుచ్చి వీరికి రు 116-0-0 లు బహుమానమును బంగారు పతకమును మహారాజావారి స్వహస్తములతో సమర్పించిరి.

(శ్రీ. వి.)

వినోదీ [illegible] చారము

మహారాజావారి యాహ్వానము మీాదనచ్చట జరుగువిద్వ త్సభకుపోయి మొంటటిరోజు సంస్కృతభాషలో మంత్రశాస్త్ర మునుగురించి గంభీరోపన్యాస మొనరించిరి. తదుపరి మరియొక సభ ఏర్పాటుచేయబడి సుమారు నాల్గువందలమంది పండిత బృందముగల సభలోమరల శాస్త్రిగారుపన్యాసముగావించిరి. మహారాజావారు అతి ఆమోదమును వెలిబుచ్చి వీరికి రు 116-00లు బహుమానమును, బంగారు పతకమును మహారాజావారి స్వహస్తములతో సమర్పించిరి.

27-10-1945 తేదిన మదరాసు ఆంధ్రమహాజనుల దరఫున చెన్నపురియాంధ్ర మహాసభ వారు పిఠాపురం మహారాజావారిని గౌరవించు సందర్భమున శ్రీ ఎ.పి. పాత్రో కె సి. ఐ.ఇ గారి యధ్యక్షతను జరిగిన మహాసభలో సర్వశ్రీ పి. రాజగోపాలాచారి, బలుసు సాంబమూర్తి, మద్రాసు మేయరు ఎమ్. రాధాకృష్ణ పిళ్లేమున్నగు ప్రముఖుల సమక్షమున శ్రీ శాస్త్రిగారు మహోపన్యాసము గావించిరి.

6-4-1947 తేదిని హైదరాబాదు ప్రధానమంత్రి సర్ మీార్జా యిస్మాయిల్‌తో సంభాషించి యాయన మెప్పునందిరి.

ఈ విషయమీాక్రింది దానివలన వ్యక్తము కాగలదు.

Hyderabad
Deccan.
6th Aprial 1947

Manthra Sastra praveena, Hanumath Upasaka Sri Sistla Chandra Mouli Sastry, President, Sanathana

Bhagavatha Bhakta Samajam of Andhra province has met his Excellency Sri Mirza Ismail tody. I undersiand that he had occasion to meet His Excellency in Mysore in 1938.

Sastriji is a well known devotee of Hanuman in Andhra desha, a follower of the Bhakti cult, and a learned Sanskrit Scholar. To all those who come to his ASRAMA at Pedhpadu (Ellore) he preaches the relrgion of bhakti Wherever Hanuman Celibarations are held, his services are eagerly sought for; and often he goes about the country giving leetures on religion. It is a pleasu e to meet such devoted souls and to know lhat his services are greatly appreeiated by people of his religious persuasion.

(Sd)———

Personal Assistant to
His Excellenny the Prime
Minister, Hyderabad.

1954-7-16వ తేదిని లోకసభాస్పీకరు శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగారికి శ్రీ శాస్త్రిగారికి పరిచయ మొనర్చుచు శ్రీ బూర్గుల రామకృష్ణా రావుగారును, శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు పంతులుగారునిచ్చిన పరిచయ లేఖలను జూడుడు.

Chief Minister

Hyderabad
Deccan
16th Jnly 1954

My Dear Shri Ananthasayanam Ayyangar. This is to introduce to you Brahmasri Slstla Chandramouli Sastry of Padapadu, Eluru Tq. He is a devotee of Sri Hanuman and is well varsed in Mantrasastra. He also cures some diceases which are not ordinarily curable. He has written many books on Mantrasastra and about

the Upasana of Hanuman. He is very much respected in the Andhra desa and has also been honoured by Maharaja of Mysore, and Travancore, Andhra Sabha of Madras and several others. He was introduced to me last year by some friends. There was a meeting in the Telugu library here in which he delivered a learned lecture on Mantrasastra and Upasana of Hanuman. I presided over fhe meetrng and had also an apportunity of descussing with him. His object in visiting Delhi is to meet our elderly statesmen and upon them the efficasy of Mantrasastra. He would like to have an interview with the president, if possible. It is with this object that he wanted me to introduce him to you. I hope you will be pleased to meet him and help him in securing an intervew with the president who is so well known as being interested in our ancient sciences in those who profess them.

With best regards.

Yours sincerely.

**(Sd ] B. Ramakrishna Rao**

**Sri Ananthasayanam Iyengar,**
Deputy Speeker, Look Sabha
NEW DELHI.

Dear friend

Sri S. Chandramouli Sastri is a grate expert in Mantrasastram. He is Coming to Delhi to meet Andhra Leaders and to spread the science Kindly patranise him.

Yours sincerely

**(Sd ) A. Kaleswara Rao**

**Sri M. Anantasayanam Iyangar**
Deputy Speaker - Lok Sabha.

20-10-1955 తేది మొదలు 31-10-1955 తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లా జడ్జి శ్రీ W. V. V సుందరరావుగారి యధ్యక్షతను హేలాపురీసంస్కృత పాఠశాలలో శ్రీ శాస్త్రి గారు హనుమదుపాసనను గూర్చి మహోపన్యాసములు గావించిరి.

2-7-1956 తేదీని తిరుమల తిరుపతి దేవస్థానముల,సంస్కృత విద్యా, భవనముల కమిటీకౌన్సిల్ వారు, వేదాంతవర్ధినీ సంస్కృతకళాశాల హైస్కూలు, ఓరియంటల్ పరిశోధనా లయముల నిర్మాణసందర్భమున శంకుస్థాపనకై భారతరాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ హైదరాబాదు విచ్చేసిన సందర్భమున తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ సి. అన్నారావుగారి యాహ్వానముపై హైదరాబాదు ముఖ్యమంత్రి డాక్టరు బూర్గుల రామకృష్ణారావుగారి ప్రతేకాహ్వానముపై హైదరాబాదు వెడలి హైదరాబాదు హిమాయత్ నగర్ రోడ్డులోగల బాలాజీభవనమున జరిగిన మహాసభలో సంస్కృత శ్లోకపఠన మొనర్చియు, మంత్రశాస్త్రముపైన వివరముగానుపన్యసించియు, రాష్ట్రపతి మున్నగు మహామహుల నందరినానందాబుధి నోలలాడించిరి.

12-7-56 తేదీ ఆంధ్రపత్రిక పై విషయమునిట్లు ప్రకటించినది.

హైదరాబాదు బాలాజీభవనంలో డా॥ రాజేంద్రప్రసాద్. ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణారావుగారల సమక్షంలో పశ్చిమగోదావరిజిల్లా పెదవాడు వాస్తవ్యులు మంత్రశాస్త్రప్రవీణ శ్రీశిష్టా చంద్రమౌళిశాస్త్రిగారు మంత్ర శాస్త్రంపై వివరముగా ఉపన్యసించారు.



1957 అక్టోబర్ 21, 22, 23 తేదీలలో నెల్లూరు పుర మందిరమునను, కన్యకా పరమేశ్వరి యాలయమందును, నెల్లూరు ఆంధ్రసభలలోను హనుమత్తత్త్వముపై నుపన్యసించిరి. నెల్లూరు ప్రజలానందమగ్నులై, పౌరుల తరపున రు. 1 116-00 లును, కన్యకాపరమేశ్వరియాలయము తరపున రు. 524-00 లును బహూకరించి శ్రీ శాస్త్రిగారిని సన్మానించిరి. ఈ విషయమును ఆంధ్రపత్రిక యిట్లు ప్రకటించినది.

## హనుమత్తత్త్వోపన్యాసములు

పశ్చిమగోదావరిజిల్లా పెదపాడు వాస్తవ్యులు శ్రీ సనాతన భాగవత భక్త సంఘాధ్యక్షులు మంత్రశాస్త్రప్రవీణ బిరుదాంకితులు, హనుమదుపాసక బ్ర. శ్రీ శిష్టా చంద్రమౌళి శాస్త్రిగారు నెల్లూరు పురమందిరమున ఈనెల 21, 22, 23 తేదీలలో మంత్రశాస్త్రమును గురించియు, హనుమత్తత్త్వమును గురించియు మహోపన్యాసములు చేసిరి. జిల్లా జడ్జి శ్రీ ఎం. వెంకటప్పగారధ్యక్షత వహించిరి. అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఆర్. వి. యం. సీతారామారావుగారు సబ్ జడ్జి శ్రీ కె. వెంకటరంగయ్యగారు శ్రీ సి టి. ఏ. నరసింహదాసుగారు. ప్రముఖ న్యాయవాదులు శ్రీ టి. వి. శివరామయ్యగారు యం. వి. సుబ్బారావుగారు, ఓ. విశ్వనాథరావుగారు మొదలైనవారనేకులు సభనలంకరించిరి. ఉపన్యాసములు వేదపఠనముతో నారంభమై జయప్రదముగా మూడు దినములు జరిగినవి. వీరి భాషణలు ఆస్తిక జనమునకు అత్యంత మోదమును గూర్చినవి. వీరు మహాపండితులు, గ్రంథకర్తలు.

ఆంధ్రప్రభ యిట్లు ప్రకటించినది.

శ్రీ సనాతన భాగవతసంఘాధ్యక్షులు, మంత్రశాస్త్ర ప్రవీణులు శ్రీ శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రిగారు (పెదపాడు పశ్చిమ గోదావరిజిల్లా) యిటీవల నెల్లూరు వచ్చి పురమంది రంలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ నెల్లూరు ఆంధ్రసభలో ఆరు ఉపన్యాసాలిచ్చారు. ఆయనకు అక్టోబరు 29వ తారీఖున నెల్లూరు పురమందిరంలో శ్రీ బెజవాడ రామ చంద్రారెడ్డిగారి యధ్యక్షతను నెల్లూరు పౌరులు ఘన సన్మా నం చేశారు. నెల్లూరు పౌరులు రు. 1,116-00 లు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం తరఫున వైశ్య బృందంవారు. రు. 524-00 లు బహూకరించారు.

## శ్రీ సుందర హనుమద్వైభవ గ్రంథావిష్కరణ మహోత్సవము

20-8-1962 వ తేదీని ఆనాటి ఆంధ్రప్రదేశ్ సమా చారశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారి యధ్యక్షతన హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయంలో జరి గిన శ్రీ సుందర హనుమద్వైభవ గ్రంథావిష్కరణ మహోత్సవ సభలో బంగారు హనుమద్ఘంటా కంకణమును, బంగారుంగర మును బహూకరించి శ్రీ శాస్త్రిగారిని సన్మానించిరి. ఆనాటి సభా విశేషములగూర్చి యాంధ్రపత్రిక యిట్లు వ్రాసినది.



...రాబాద్ కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో 20న "శ్రీ సుందర హనుమద్వైభవం" గ్రంథకర్త చంద్రమౌళిశాస్త్రిగారికి డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు సువర్ణకంకణం బహూకరించినప్పటి చిత్రం

# సుందర హనుమద్వైభవం

## గ్రంథ ఆవిష్కరణ

హైదరాబాదు, ఆగష్టు 23:—రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయంలో శ్రీ శిష్టా చంద్రమౌళిశాస్త్రి వ్రాసిన "శ్రీసుందరహనుమద్వైభవము" గ్రంథాన్ని ఈ నెల 20న ఆవిష్కరించారు. శ్రీ శాస్త్రిగారి కృషిని శ్లాఘించారు.

డాక్టరు బూర్గుల రామకృష్ణారావుగారు శాస్త్రిగారికి సువర్ణకంకణాన్ని తొడిగారు. శాస్త్రిగారి ప్రతిభను కొనియాడారు.

శ్రీ అన్నె సత్యనారాయణ స్వాగతమిచ్చారు.

శ్రీ అమ్మనారి గోవిందాచార్యులు, శ్రీ డి. వెంకటావధాని మాట్లాడారు. శ్రీ వేదాంతకవి పద్యరత్నాలను సమర్పించారు. శ్రీ పోతుకూచి సాంబశివరావు అభినందనలు తెలిపారు. శ్రీ చంద్రమౌళిశాస్త్రిగారు ఉచిత రీతిని సమాధానం



# Sai is Sixty

*Sathya Sai Baba's sixtieth birthday was celebrated with devotion, pomp and splendour at Prasanthi Nilayam on 23 November, 1985*



There were still four hours to dawn on 23 November, 1985, but Puttaparthi in Andhra Pradesh was a sea of devotees who had come from all over the world to pay their respect to the saffron-clad mystic, Sathya Sai Baba, on his sixtieth birthday. Puttaparthi which has become synonymous with the *bhagwan*, with its Sai University, the Sathya Sai College and the Eswaramma High School, was spruced up to make the sixtieth birthday celebrations a memorable occasion.

As the sun climbed over the distant hillocks, the multitude surged into the stadium, peering anxiously at the huge decorated stage for a glimpse of the godman. Centrestage on a red carpet stood a magnificent silver blue throne. The Baba's sayings were painted on the rocks around the stadium, reassuring the devotees: "Faith is beyond reason", "More desire, more despair", "Joy and grief come like night and day..."

Among the sea of Sathya Sai Baba devotees were the Governor of Bihar, P. Venkatasubbiah, the Governor of Punjab, S. D. Sharma, the Governor of Karnataka, A. N. Banerji, Justice V. Balakrishna, diplomat M. K. Rasgotra, chairperson of the University Grants Commission, Dr Madhuri Shah, and more than 13,000 foreigners from 46 countries. It was an incredible show of love and devotion.

A few kilometres from the stadium, Sathya Sai Baba left his house and stepped onto a carriage drawn by seven horses and adorned with

**(Right) Eighty-year old P. Shastri among the thousands of devotees waiting for Baba's darshan and (below) the colourful procession**



శాస్త్రి రచించిన "శ్రీ సుందర హనుమద్వైభవం" గ్రంథాన్ని ఆగస్టు 20 వ తేదీన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆవిష్కరించిన సందర్భంలో ప్రసంగిస్తున్న శ్రీ బూర్గుల రామకృష్ణారావు

ప. గో జిల్లా పెదపాడు వాస్తవ్యులని, తాము ఏలూరులో ఉండేవారమని, తాము రామభక్తులమని, శ్రీ శాస్త్రిగారు గొప్ప హనుమద్భక్తులని, వారి మంత్రశాస్త్ర పాండిత్యము అపారమని, ఆర్ష శాస్త్రపండితులను, ప్రభుత్వం ప్రజలు ఆదరించి మన శాస్త్రాలను నిలబెట్టుకోవాలని కోరారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని శ్రీ శాస్త్రిగారి గ్రంథం హనుమంతుని విజ్ఞానసర్వస్వమని, అందు శ్రీ శాస్త్రిగారి పాండిత్యం, కథాకథన సంవిధానం అద్భుతంగా వున్నవని పలికిరి శ్రీ వేదాంతకవి శాస్త్రిగారికి పద్యరత్నాలను సమర్పించారు. నిలయ కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు అభివందనాలు తెలిపారు. శ్రీ చంద్రమౌళిశాస్త్రి ప్రశంసలకు సన్మానానికి ఉచితరీతిని సమాధానమిచ్చారు. శ్రీ హనుమంతుని చిత్రపటానికి హారతినిచ్చి నైవేద్యాన్ని సమర్పించారు. సభకు వచ్చిన ప్రముఖులలో శాసనపరిషత్తు అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ కొండవల్లి వాసుదేవరావు, యం. ఆర్. పాయ్, వి. శ్రీహరి, కలువకొలను వెంకట్రామయ్య, వేదాట రామానుజస్వామి ప్రభృతులున్నారు.

శ్రీ సుందర హనుమద్వైభవ గ్రంథమును గూర్చి ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అమాత్యులు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావుగారి యభిప్రాయ మిట్లున్నది.

ఎమ్. ఆర్. అప్పారావు
మినిష్టర్ ఫర్ ఎక్సైజ్
అండ్ ప్రొహిబిషన్

హైదరాబాదు

# అభిప్రాయం

మంత్రశాస్త్రవేత్తలు పండితులు అయిన శ్రీ శిష్ట్లా చంద్రమౌళి శాస్త్రిగారు వ్రాసిన శ్రీ సుందర హనుమద్వైభవము నాకు చేరినది. కేవలం మంత్రశాస్త్ర ప్రావీణ్యమేగాక తత్సంబంధమైన అనుభవ కూడా వుంటేనే తప్ప యిటువంటి గ్రంథం వ్రాయడం సాధ్యంగాదు. హనుమదుపాసకులైన శ్రీ చంద్రమౌళి శాస్త్రిగారి మంత్రశాస్త్ర ప్రావీణ్యం సుందరకాండ మహామంత్రానుష్ఠాన క్రమమాదిగా అధ్యాయములతో స్ఫుటంగా గోచరమవుతున్నది. ప్రథమాధ్యాయమంతా శ్రీ శాస్త్రిగారి పురాణ పరిజ్ఞానాన్ని, ఉపనిషత్పరిజ్ఞానాన్ని, వారి సమన్వయశక్తిని ప్రతిబింబిస్తున్నది. ప్రాచీన పద్ధతిని అధ్యయనం చేసిన పండితులకు రచనాశక్తి- రచనలో ఒక క్రమపద్ధతి ఉండదన్న సామాన్యాభిప్రాయం శ్రీ శాస్త్రిగారి విషయంలో పరాస్తమయిందనడంలో సందేహంలేదు. శాస్త్రీయమైన యీ గ్రంథాన్ని ఆస్తికలోకమంతా శ్రద్ధాసక్తులతో అధ్యయనంచేసి సక్రమంగా సుందరకాండ పారాయణంచేసి తరిస్తుందని ఆశిస్తున్నాను.

(సం) యమ్. ఆర్. అప్పారావు

శ్రీ శిష్ట్లా చంద్రమౌళి శాస్త్రిగారు
పెదపాడు
ఏలూరు తాలూకా, ప॥ గో॥ జిల్లా

## చైనా దురాక్రమణ సమయమున తన్నివారణార్థము తాంత్రిక యజ్ఞనిర్వహణము

1940వ సం॥రమున ద్వితీయ ప్రపంచ సంగ్రామమున బ్రిటనుకు విజయము చేకూర్చుటకై శ్రీ శాస్త్రిగారిచే నిర్వహింపబడిన యజ్ఞవృత్తాంతమును, దాని ఫలితము నెరిగిన ప॥గో॥ జిల్లా జాయింటు కలెక్టరు శ్రీ కె. రంగారావు చైనా దురాక్రమణ నివారణకై యజ్ఞము నొనరింపుడని కోరగా స్వస్తిశ్రీ శుభకృత్ నామ సం॥ర కార్తిక బ॥ ౧౦ బుధవారం మొదలు మార్గశిర శు॥ విదియ గురువారం పర్యంతం (21-11-62 నుండి 29-11-62 వరకు) భీకరసంగ్రామ, చైనా దురాక్రమణ నివారణార్థము, శాంతి పరిరక్షణార్థము వేద విహిత పురాణాది ప్రోక్తమునగు నవాహ్నిక జపయజ్ఞదీక్షా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాలు చేయుండలో దేశవిఖ్యాతిని పొంది మైసూరు, తిరువాన్కూరు, హైదరాబాదు, గద్వాల సంస్థానాలలో గొప్ప గౌరవాన్ని పొంది 1940వ సం॥రంలో ప్రపంచం సంగ్రామ నివారణార్థము కృషి చేసిన పెదపాడు గ్రామ కాపురస్థులు మంత్రశాస్త్ర ప్రవీణ హనుమదుపాసక బ్రహ్మశ్రీ శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రి ఈ జపయజ్ఞ దీక్షాక్రమం జరిపించారు. అఖండ దీపారాధన, వేద పారాయణ, సుందరకాండ పారాయణ, త్రికాలపూజల తోను హనుమన్మంత్రానుష్ఠానముతోను ఈ కార్యక్రమం దిగ్విజయంగా ప్రతినిత్యము జరిగింది. ఈ సందర్భంలో పండితులు బ్రహ్మశ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రి పూర్ణాహుతి అర్పించారు. ప॥ గో॥ జిల్లా జాయింటు కలెక్టర్ శ్రీ

కె. రంగారావు చైనా దురాక్రమణ సందర్భంలో జపాల అవశ్యకత ఎంతైనా ఉందని పలికారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో ఆర్థిక సహాయాన్ని ఏలూరు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ భోగరాజు బుచ్చి రామయ్య, శ్రీ భాగవతుల శర్మగారలు అందించారు.

కార్యక్రమం ముగింపు తేదీని శ్రీ రాంపల్లి సుబ్బారావు, బి. ఏ. బి. యల్. శ్రీ శిష్టా చంద్రమౌళి శాస్త్రికి, శ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రికి, వస్త్రాలంకరణతో సత్కారం చేశారు. ఈ సభలో శ్రీ మల్లాది శ్రీరామ మూర్తి గానకచేరీ జరిగింది. శ్రీ భాగవతుల శర్మ జమా ఖర్చులు నివేదించారు, ఈ సభ శ్రీ భోగరాజు బుచ్చి రామయ్య వందనసమర్పణతో ముగిసింది.

ఈ సందర్భమున శ్రీ శాస్త్రిగారికి ధన్యవాదములు తెలుపుచూ భారత రాష్ట్రపతి వ్రాయించిన యుత్తరము గమనింపదగినది.

Presidents Secretariat
Rastrapati Bhavan
New Delhi
Nov., 30, 1962

Dear Sir,

The President wish to me to than you for your letter of the 23rd November 1962.

Yours faithfully
(Sd ) **V. J. MOORE**
Uunder Secretary

**Sri Sistala Chandramouli Sastry**
**Pedapadu, W. G. Dt.**

కాకినాడ సభలు :

వీనినిగూర్చి పత్రికా ప్రకటన 'మిట్లున్నది.

## శ్రీ మనుమత్తతో్పన్యాసాలు

కాకినాడ ఫిబ్రవరి 8 :- మంత్రశాస్త్ర ప్రవీణ హను మదుపాసక శ్రీ శిష్టా చంద్రమౌళిశాస్త్రి (పెదపాడు) స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి యాలయములోను, జగన్నాథ పురంలోను, దివ్యజ్ఞాన సమాజంలోను, తాము రచించిన సుందరహనుమద్వైభవమునందలి సుందరకాండ ప్రాశస్త్యము పారాయణ విధానముల గురించి, ఏ కార్యమునకు ఏ సంపుటితో పారాయణ చేయవలెనో మున్నగు విధానాలన్నీ ఉప న్యాసరూపంగా తెలిపారు. ప్రాచీనవాఙ్మయములో రామా యణమునకు ఆదికావ్యమను ప్రశస్తిఉన్నది. ప్రాచీన సాహి త్యములో ఉత్తమోత్తమముగ పరిగణింపబడుచున్నది రామా యణము భారతీయేతరులు ఇందులోని కవిత్వ సంపత్తి మాత్రమే గ్రహింపగలిగారు. కాని మనకు రామాయణము కావ్యము మాత్రమే కాదు. ఈ రామాయణము మంత్రా త్మకమై వేదరహస్యములను తెలియజేయునదియై. సర్వపాప ములనుండి విముక్తులజేయునదియునియు స్పష్టమవుతున్నది. రామాయణసారము సుందరకాండము, భారతసారము భగ వద్గీత కనుక నే అవి రెండును మనకు నిత్యపారాయణయోగ్య ములయినాయి. భగవద్గీత మోక్షసాధనము కాగా సుందర కాండమైహికాముష్మిక సాధనమగుచున్నది. అని శ్రీ శాస్త్రి గారు జాతకప్రశంసలో గ్రహముల దోషములకు శాంతులు.

రోగతత్వములకు హనుమదుపాస్తిచే శాంతివిధానములు అనే కములు స్పష్టీకరించారు. సకలకార్యములు హనుమత్ప్రభావమున సాధించగల విధానములు గ్రంథస్థమయినవనియు వారి యుపన్యాసములో తెలిపారు.

సుందరహనువద్వైభవం ఎంతో ఉత్కృష్ట గ్రంథమని పలువురు కొనియాడారు. సభకు శ్రీములుకుట్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పలువురు ప్రముఖులు విచ్చేశారు.

4-12-1962 తేదీని శ్రీ శ్రీ శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు మారుతీవిగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ సందర్భమున పంపిన ప్రత్యేకాహ్వానముపై శ్రీ శాస్త్రిగారచటకు వెడలి శ్రీశ్రీశ్రీ స్వాముల యాశీర్వాదములను నభినందలను నందికొనిరి.

1964వ సం॥రమున శ్రీ సత్యయిబాబావారి జన్మదినోత్సవసందర్భమున శ్రీశాస్త్రిగారు బాబావారిచే ఆహూతులై పుట్టపర్తి వెడలి శ్రీబాబావారిని దర్శించి మహాజనుల సమక్షమున మంత్రశాస్త్రముపై మహోపన్యాసము గావించి సభ్యులనానందపరవశుల గావించిరి. శ్రీబాబావారు శ్రీశాస్త్రిగారి యుపన్యాసమును అమూలాగ్రము విని సంతృప్తినంది శాస్త్రిగారిని హారముతో బహూకరించి సత్కరించిరి.

1971వ సం॥రమున యావద్భారతమందలి పండితుల రావించి శ్రీబాబావారు పుట్టపర్తిలో హిందూధర్మమును ప్రబోధించు నుపన్యాసముల గావింపజేసిన సందర్భమున శ్రీ శాస్త్రిగారు మంత్ర శాస్త్రముపై అనన్య సామాన్యమును, అపూర్వమునగు మహోపన్యాస మొనర్చి యావద్భారతదేశాగతపండిత ప్రకాండుల మెప్పువడసిరి.

14-7-1965 తేదీన మాజీరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని హైదరాబాదు బొలారం క్యాంపులో దర్శించి ప్రసంగించి వారి మెప్పులనందిరి. 9-10-1966 వ తేదీని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మహాశయులను హైదరాబాదు బొలారం క్యాంపులో దర్శించి ప్రసంగించి వారి ప్రశంసలనందిరి.

1981 ఫిబ్రవరి నెలలో తూర్పుగోదావరిజిల్లా ముంగండ అగ్రహారమున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సంస్కృత విద్వాంసులను సన్మానించు సందర్భమున మంత్రి శ్రీభాట్టం శ్రీరామమూర్తి ద్వారా శ్రీ శాస్త్రిగారిని సన్మానించి తన యుచితజ్ఞతను వెల్లడించినది.

1982వ సం॥రమున ఇదివరలో రచించిన శ్రీ సుందర హనుమద్వైభవముతోపాటు హనుమన్మంత్రానుష్ఠాన ప్రకాశిక హనుమద్విలాసము, హనుమత్ప్రతిష్ఠాకల్పము, హనుమద్వ్రత జయస్త్రీ ప్రదక్షిణ కల్పమునను గ్రంథ రత్నముల రచించిలోకమున కందించిన యుదారగుణ శోభితులు శ్రీశాస్త్రిగారు.

1983 నవంబర్ నెలలో భారతదేశమును దర్శింపవచ్చిన బ్రిటన్ రాణి ఎలిజబెత్ II ను ఆశీర్వదించుచు శుభాకాంక్షల దెల్పిన శ్రీశాస్త్రిగారికి ఆమె పంపిన ధన్యవాదములు దెల్పు ఈ యుత్తరమును చూడుడు.

ఇంతవరకు శ్రీశాస్త్రిగారి మంత్రశాస్త్రప్రావీణ్యమునకు, ఉపాసనామహిమకు, గ్రంథరచనాశక్తికి, మంత్రశాస్త్ర ప్రచారాసక్తికి, నిదర్శనములుగాచూపినవి మచ్చుతునకలు మాత్రమే.









ఇక వారి హనుమద్భక్తికి. త్యాగాసక్తికి, లోకోపకారానురక్తికి సూచకములుగా దిఙ్మాత్రమునవి చేయుదును

1950వ సంవత్సరమున తమ గృహమునకు సుమారు వందగజముల దూరమున పెదపాడు నుండి హనుమాన్ జంక్షనుకు పోవురోడ్డునకు ప్రక్కనగల తమ పొలములో హనుమద్దేవాలయమును నిర్మించి, స్వామినందు ప్రతిష్ఠించి ఆయాలయావరణమందు అర్చకునకొకగృహము నేర్పాటుగావించి, స్వామినిత్యార్చనాదుల కొఱకయకరము భూమినిచ్చిన యుదార హనుద్భక్తులు శ్రీశాస్త్రిగారు.

శ్రుతిస్మృతిపురాణేతిహాసములను, పరాశరసంహితాద్యనేక గ్రంథములను బరిశీలించి 1. సుందరహనుమద్వైభవము 2. హనుమన్మంత్రానుష్ఠాన ప్రకాశిక 3. హనుమద్విలాసము 4. హనుమత్ప్రతిష్ఠాకల్పము 5. హనుమజ్జయంతీ ప్రదక్షిణకల్పము అను గ్రంథరత్నముల రచించి జిజ్ఞాసువులగు హనుమద్భక్తుల కెనలేని మహోపకార మొనర్చిన పరోపకార పారీణగుణ శోభితులు శ్రీచంద్రమౌళిశాస్త్రిగారు.

1935వ సం॥రము అనగా యువనామ సం॥ర వైశాఖ బహుళదశమి మొదలు ప్రతివత్సరము శ్రీహనుమజ్జయంత్యుత్సవముల నిర్వహించుచున్నారు. ఇప్పటి వరకు జరిపిన 49 యుత్సవములలోనొకటి సాప్తాహ్నిక దీక్షతోడను, మిగిలినవి పాంచాహ్నిక దీక్షతోడను జరుపబడినవి. ఈ 1984వ సంవత్సరము శ్రీరక్తాక్షి నామ సంవత్సర వైశాఖబహుళ దశమి రోజున జరువునుత్సవము ఏబదవదగుటచే దీనిని స్వర్ణోత్సవముగా జరుపదలచి

శ్లో॥ ఆద్యః ప్రసన్నహనుమాన్ ద్వితీయోవీరమారుతిః
తృతీయో వింశతిభుజః చతుర్థః పంచవక్త్రికః
పంచమోష్టాదశ భుజః శరణ్యస్సర్వదేహినామ్
సువర్చలా పతిష్షష్ఠః సప్తమస్తు చతుర్భుజః
అష్టమః కథితః శ్రీమాన్ ద్వాత్రింశభుజమండలః
నవమోవానరాకారః ఇత్యేవం నవరూపధృత్.

అను ప్రమాణము ననుసరించి శ్రీహనుమత్స్వామి వారి యవతారసంఖ్యతో నీ జయంత్యుత్సవములు నవాహ్నిక దీక్షతో జరుపుచున్నారు. శ్రీస్వామివారి పంచముఖములకు నైదుహోమకుండము లేర్పరచి. తత్తన్మంత్రానుష్ఠానము, హోమములు జరుపబడును. ఇంతియెగాక ప్రతినిత్యము తమలపాకులు, మారేడుదళములు, తులసిదళములు, గంగసిందూరము మున్నగు విశేషద్రవ్యములతో సహస్రనామార్చనములు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, సూర్యనమస్కారములు, మహాలింగార్చన, సుందరాకాండపారాయణ మన్యుసూక్తపారాయణ, వేదపారాయణ జరుపబడును. ఇవి కాక భజనలు, హరికథలు, ఉపన్యాసములు మున్నగు సద్గోష్ఠులు జరుగును.

పై విధముగా చిన్నతనము నుండియు వంశక్రమాగత మంత్రానుష్ఠానపరులై మంత్రసిద్ధినంది, శ్రీఅంజనేయస్వామి వారి సాక్షాత్కారమునంది, కరుణాతరంగితాంతరంగులై. తమ మంత్రశక్తి ప్రభావముచే లోకోపకారమొనర్చుచు, సకలాంధ్రదేశమందే కాక మైసూరు, తిరువాన్కూరు, మదరాసు మున్నగుచోటుల నపూర్వసన్మానములంది సప్తస్థానములలో దేవాలయనిర్మాణ దేవప్రతిష్ఠాదులను గ్రంథరచనము నొనర్చి ప్రశాంతముగా తమయుపాస్య దైవమంత్రానుష్ఠానమున కాలముగడుపుచున్న శ్రీచంద్రమౌళిశాస్త్రిగారు ధన్యజీవులు. వారిచరితము ధన్యము. లోకమునకనుసరణీయము.

ఓం తత్సత్

BUCKINGHAM PALACE

12th December 1983

Dear Sir

I am commanded by The Queen to thank you for your letter and your message of good wishes.

Her Majesty and The Duke of Edinburgh greatly enjoyed their visit to India.

The Queen was interested to see the enclosures with your letter and I am returning them to you with this reply.

Yours sincerely

W Heseltine

Sistla Chandra Mouli Sastry.

# పండిత ప్రశంసా

I

బ్రహ్మశ్రీ శిష్ట్లా చంద్రమౌళి శాస్త్రి గారు ఆంధ్ర, మైసూరు, కేరళ రాష్ట్రములయందుఁ బ్రసిద్ధిఁగాంచిన మంత్ర శాస్త్రవేత్తలు.

వీరు ప్రస్తుతము సుందర హనుమద్వైభవ మను గ్రంథరాజమును భక్తుల కొఱకు రచించినారు.

వీరి యీ గ్రంథ రచనయందు బహు సంహితాగత విషయములను వ్రాయుటయేగాక బహు వేదాంత విషయములను గూడ పాఠకులయు, భక్తులయు క్షేమమును వాంఛించి వ్రాసినారు. వీరిగ్రంథముసర్వభక్తజనోత్తారకముగానుండు ననుటలో సంది యములేదు.

శ్రీమద్రామాయణస్థ సుందరకాండమున కాపేరు వచ్చుట హనుమంతునకు సుందరుఁడన్న పేరు గలిగి యుండుటవలన నని తత్ర తత్ర పండితులు చెప్పుదురు. సంహితలోఁగూడ నమ్మవారితో నీశ్వరుడు హనుమంతునకు సుందరుఁడన్న పేరు కూడఁ గలదని చెప్పినట్లు కలదు.

ఆ భాగ మీ గ్రంథమునం దుద్ధృతమై యున్నది.

సుందరహనుమన్మంత్ర మని యొకటి కలదు. ఆ మంత్రము గూడ నీ గ్రంథమునందు గలదు.

బ్రహ్మ పదార్థము సత్యం శివం సుందరం అనిచెప్పఁబడు చున్నది.

కనుక సుందర శబ్దము బ్రహ్మ పదార్థమునకుఁ బ్రతీకగా జెప్ప వచ్చును.

అట్లుకూడా నీ సుందరకాండము మహాతత్త్వ బోధకమని చెప్ప[illegible]ను. 'అశోచ్యా నన్వశోచస్త్వం' అన్న మాటలు తొలుత చెప్పినది ఆంజనేయులు. వాలి కొఱకు దుఃఖించు తారకు హనుమ యీ ఉపదేశమును జేసెను. భగవంతుడు తన గీతలను దీనితోఁ బ్రారంభించెను. హనుమ పరమయోగి,

సాక్షాత్ బ్రహ్మ పదార్థము వంటివాడు. ఆయనకు బ్రహ్మ పదార్థమునకు భేదములేదు. ఈ విషయము పలుచోట్ల నిరూపింపఁబడి యున్నది.

శ్రీ శాస్త్రిగారు సుందర హనుమద్వైభవ మన్న పేరుతో నిట్టి గ్రంథమును వ్రాసి భక్తుల కందిచ్చుట యన్నది తెలుఁగువారు మఱువరాని మహోపకారము.

ఈ గ్రంథమును జదివి భక్తులు తరింతురుగాక.

ఆంధ్ర ఆస్థానకవి
విశ్వనాథ సత్యనారాయణ.

II

మంత్రశాస్త్ర ప్రవీణులును, శ్రీ హనుమదోపాసకులును అయిన బ్రహ్మశ్రీ వేదమూర్తులు శ్రీ శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రిగారిచే రచించబడిన "శ్రీ సుందర హనుమద్వైభవము" అను గ్రంథరాజమును ఆవిష్కరించు మహద్భాగ్యము భగవత్ప్రేరణచే నాకు కలిగింపబడినది. అందు వలన నా జన్మధన్యత నొందినట్లు భావించుచున్నాను. ఈ గ్రంథమును చూచితిని. చాలా ముఖ్యములైన విషయములు శృతిస్మృతి పురాణాంతర్గతములగు వానిని శ్రీ శాస్త్రిగారు వారు పాండిత్య ప్రకర్షవలన సులభమైన శైలిలో చదువరులకు అందచేసి యున్నారు.

శ్రీ శాస్త్రిగారి జీవితము శ్రీ హనుదోపాసనకు, హనుమత్సేవకు అంకితము. హనుమత్కటాక్షము వారియందు పూర్తిగా గలదు. వారి వంశమందే ఈ ఉపాసన పారంపర్యముగా వచ్చుచున్నది. అట్టి నిష్ణాతులు వ్రాసిన గ్రంథరాజము ఉత్తమోత్తమమని వేరే చెప్పనక్కరలేదు.

హనుమంతునికి సుందరుడు అని పేరు ఎటులవచ్చినదో నిరూపించుటకు శ్రీ శాస్త్రిగారు అనేక నిర్దిష్టమైన నిదర్శనములను చూపియున్నారు. సుందరకాండ విశిష్టతను అనేకచోట్ల సప్రమాణముగా వివరించిరి. ఒకచో వారు ఈ క్రింది విధముగా వ్రాశిరి.

"రామాయణసారము సుందరకాండము
భారతసారము భగవద్గీత కనుకనే
అవి రెండును మనకు నిత్యపారాయణ
యోగ్యములు అయినవి, భగవద్గీత
మోక్షసాధనముకాగా, సుందరకాండ
మైహికాముష్మిక సాధన మగుచున్నది"

శతకంఠ రావణ కథను వివరించునపుడు శ్రీ శాస్త్రిగారు హనుమంతుడు పరబ్రహ్మ స్వరూపుడని సప్రమాణముగా నిరూపించిరి. సాక్షాత్ భగవాన్ శివుడే హనుమంతుడాయెను గదా!

సుందరకాండ మహా మంత్రమనియు, అట్టి మహామంత్రానుష్టానక్రమమును, సుందరకాండపారాయణ రీతిని, ఆంజనేయపూజా దిక్రమమును, సప్తసర్గ పారాయణ విధియు, పంచముఖీ సప్తముఖీ హనుమత్ ప్రార్ధనలను, సంతాన హనుమత్ మంత్రమును, అనేక చికిత్సా విధానములను, గ్రహదోష శాంతులను, శ్రీ సీతారామాంజనేయ అష్టోత్తర నామావళులను, ఆంజనేయ సహస్ర నామమును, శ్రీ రామోత్తర తాప నిషత్తులోని ముఖ్యాంశములను, వాల్మీకి రచిత సుందరకాండ మూలమును ఈ గ్రంథమునందు పొందుబరచిరి. శ్రీ హనుమదోపాసకులకు, సుందరకాండ పారాయణా పారీణులకు ఈ గ్రంథము హనుమత్ జలధి అయి అనేక ముఖ్యాంశములకు నిధి అయి వెలుగొందుచున్నది.

రామాయణ గాథ శతకోటి ప్రవిస్తరము. అందులోని ప్రతి అక్షరమును మహాపాతకనాశమని ఆర్యోక్తి. అట్టి పవిత్ర గ్రంథములోని భాగమే ఈ గ్రంథరాజము. శ్రీ శాస్త్రిగారు ఈ గ్రంథ రచనకు పూనుకొననిచో ఇట్టి మహదవకాశమును చదువరులు కోల్పోయెడివారు. ఈ గ్రంథము అచ్చునకు ప్రచురణకు దోహదకారులైన వారు ధన్యులు.

పండిత పామరులను ఈ గ్రంథరాజము తృప్తిపరచుననుటలో

సందియములేదు. భక్తాగ్రేసరు లెల్లరు ఈ గ్రంథమును చదివి తరింతురు గాక!

ఇట్లు,
గొల్లపూడి వెంకటరామశాస్త్రి,
29–4–76
(రిటైర్డు జడ్జి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు,
హైదరాబాదు)

III

**I have gone through the book 'SUNDARA HANUMATH VAI BHAVAM' written by Sri Sistla Chandramouli Sastry who is well known for his proficiency in Mantra Sastra. This book is bound to be welcomed by orthodox devotees of Sri Rama and Sita and Bhaktas of Hanuman. It Contains all that they would like to have in a compendious form the original verses of Sundarakanda, the parayana vidhi, the pooja vidhanam, stories of Sri Anjaneya, Ashtottarams etc. I hope this book will read and made use of by a large number of Asthikas and will serve to spread the gospel of Ramayana and the incomparable devotion of Sri Anjaneya, throughout the length and breadth of Andhra Pradesh.**

*Alladi Kuppuswami*
30-4-1976
JUDGE, HIGH COURT OF
ANDHRA PRADESH
HYDERABAD

శ్రీ శివాయ గురవేనమః

# పండితాభిప్రాయములు

"వసంతవల్లోకహితం చరంతో వసంతి సంతః" అను వట్లు సజ్జనులు, లోకోపకారకరణపరాయణులు నైన శ్రీ శిష్టా చంద్రమౌళిశాస్త్రిగారు గురుకటాక్షలబ్ధ మంత్రోపదేశ తదనుష్ఠానములచే తాము కృతార్థులగుటయేగాక, లోకహితమునాకాంక్షించుచు, తమ మంత్రశాస్త్ర పాండిత్యమును తదనుష్ఠానప్రావీణ్యమును పురస్కరించికొని, అనేకానేకగ్రంథముల నుండి సంగ్రహించి వ్రాసిన గ్రంథములు ననేకములు.

వీరు హనుమద్బ్రహ్మోపాసకులగుట, తన్మంత్ర రహస్యములు, తద్భేదములు, తదనుష్ఠానక్రమ, నియమములు తదనుకూల యోగ్యదేశకాలాదులు వివరించుచు నీ గ్రంథములు రచింపబడినవి. వానిలో నీ శ్రీ హనుమద్వ్రతజయంతీ ప్రదక్షిణ వ్రతకల్పము, హనుమద్భక్తుల కత్యంతోపకారకమై విలసిల్లు ననుటలో నెవ్వరికిని విప్రతిపత్తి యుండజాలదని నా దృఢవిశ్వాసము.

సహస్రపూర్ణ చంద్రదర్శన మొనరించిన వయోవృద్ధులయ్యు లోకోపకారబుద్ధితో నిట్టి గ్రంథముల ప్రకటించు నీమంత్రశాస్త్ర ప్రవీణుని హనుమద్బ్రహ్మము ఆయురారోగ్యైశ్వర్యాదు లోసంగి, యింకను నిట్టి గ్రంథగ్రథన శక్తి

యుక్తుల నొసంగుగాక యని శ్రీ యాంజనేయస్వామి
ప్రార్థించుచున్నాను.

ఈ గ్రంధమును జదివి లా ముపకృతినంది భక్తవరుల పరోపకారపరు లగుదురుగాక.

ఓం తత్సత్

ఏలూరు
30-4-8.

సాహిత్యవిద్యాప్రవీణ, విద్వాన్
ఇంద్రకంటి సూర్యనారాయణమూ